
నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## మహారాష్ట్ర మంత్రి హసన్ ముష్రిఫ్‌ను కలిసిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చే సిన మహారాష్ట్ర వైద్య విద్య, ప్రత్యేక సహాయ శాఖల మంత్రి హసన్ ముష్రిఫ్‌ను తిరుపతి కర కంబాడి రోడ్డులో గల బీవీఆర్ గెస్ట్‌హౌస్‌లో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావుతో కలిసి నెల్లూరు పార్ల మెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హసన్‌ను అబ్దుల్ అజీజ్ శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించారు. వారితోపాటు జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, సాబీర్ ఖాన్, మైజుల్లా హుస్సేని, రియాజ్ తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు అండగా జాప్

- యూనియన్ తరపున రూ.10 వేలు ఆర్థిక సాయం ప్రకటించిన జిల్లా అధ్యక్షులు నరేష్
- ఏపీఈజేయు యూనియన్ సమావేశంలో పిలుపు, స్పందించిన మిగిలిన యూనియన్లు
- అప్పటికప్పుడు రూ.10 వేలు ఇస్తామని ఏపీఈజేయు యూనియన్ ప్రకటన
- ఒకట్రెండు రోజుల్లో మిగిలిన యూనియన్లు ప్రకటించే అవకాశం
- వచ్చిన మొత్తాన్ని మంత్రులకు అందజేయనున్న యూనియన్ల నేతలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలో వరదకు సర్వసం కోల్పోయిన బాధితులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రూ. 10 వేల సాయం ప్రకటించింది. నెల్లూరు జిల్లాలో ఏపీఈజేయు యూనియన్ నాలుగో మహాసభ సందర్భంగా.. జిల్లాలోని అన్ని జర్నలిస్టు యూనియన్ల అధ్యక్షులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించారు. సమావేశంలో జాప్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ద్రోణాదుల నరేష్ కుమార్ జర్నలిస్టుల సమస్యల

-మిగతా 2లో

## జిల్లాను స్వచ్ఛత వైపు నడిపిద్దాం

- స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి
- జిల్లాలో అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు
- జేసీ కార్తీక్ పిలుపు
- నగరంలో ప్రజలను చైతన్యపరిచేలా స్వచ్ఛత హి సేవ ర్యాలీ
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు




*నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు జిల్లాను స్వచ్ఛత వైపు నడిపించేందుకు ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నగరంలోని విఆర్సి మైదానంలో స్వచ్ఛత హి సేవ ర్యాలీని జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జేసీ మాట్లాడుతూ.. జిల్లాలో నేటి నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలను చ్కైతన్యపరిచేలా నగరంలో సాగిన ర్యాలీ వీఆర్‌సీ నుంచి గాంధీ బొమ్మ కూడలి వరకు కొనసాగి తిరిగి వీఆర్‌సీ మైదానం వరకు కొనసాగింది.

గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్, కమిషనర్, జడ్పీ చైర్‌పర్సన్, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ ర్యాలీలో ప్లకార్డులు చేతబట్టిన విద్యార్థులు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి.. ప్రకృతిని పరిరక్షించండి, ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణ ముద్దు, ఎలక్ట్రిక్ వాహనాలను వాడండి.. కాలుష్యాన్ని అరికట్టండి, చెత్తను తొలగిద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం.. అంటూ

-మిగతా 2లో

**వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

## కొడవలూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్

- ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చు
- క్యాన్సర్ రహిత కోవూరు సాధనలో భాగస్వాములు కండి
- ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి
- కొడవలూరులో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ విజయవంతం చేయండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మనిషిని జీవచ్ఛవంలా క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందుకూరు పేట మండలంలో ఈనెల 10 నుంచి ప్రారంభమై వారం రోజులపాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ నిర్వహించిన పింక్ బస్ రేపట్నుంచి కొడవలూరు మండల కేంద్రంలో సేవలు అందించనుందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. వారం రోజులపాటు ఇందుకూరుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 500 మందికి పైగా మహిళలు, పురుషులకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షల సందర్భంగా.. క్యాన్సర్ లక్షణాలు ప్రాథమిక దశలో నిర్ధారణ అయితే, తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో టీటీడీ ప్రాణదాన పథకం ద్వారా ఉచిత వైద్యసేవలు అందిస్తామన్నారు. ఇందుకూరుపేట

-మిగతా 2లో

**కిసాన్ క్రాఫ్ట్‌ను సందర్శించిన**

## ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభగిరిపట్నంలో ఉన్న కిసాన్ క్రాఫ్ట్‌లో మంగళవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యం వారు సోమిరెడ్డికి సాదరంగా ఆహ్వానం పలికారు. తొలుత సోమిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఫ్యాక్టరీలో తయారయ్యే వ్యవసాయ పనిముట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో సోమిరెడ్డి మాట్లాడుతూ.. కిసాన్ క్రాఫ్ట్ సంస్థ పొదలకూరు మండలానికే గర్వకారణమన్నారు. గతంలో

-మిగతా 2లో

# వరదలపై సోమిరెడ్డి మాట్లాడితే తప్పేంటి ?

### మాజీ మంత్రి కాకానికి టీడీపీ సూటి ప్రశ్న




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలో వరదలపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడితే ఏదో తప్పు చేసినట్లుగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి విమర్శలు చేయడం ఏమిటని మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు మునిరెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, న్యాయం నిపుణులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, బీసీ నాయకులు శీనయ్య, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి తీవ్రస్థాయిలో మాజీ మంత్రిపై విమర్శలు చేశారు. ఇప్పటికైనా కాకాణితమ నాయకుడి పై విమర్శలు మానుకోవాలని లేదంటే చెప్పాల్సిన రీతిలో మాట్లాడి సమాధానం చెప్తామన్నారు. గత ఐదేళ్ల పరిపాలనలో ఏ ఒక్క దళిత గ్రామాన్ని అయిన దత్తత తీసుకున్నారా అంటూ జనరల్ సెక్రెటరీ ప్రశ్నించారు. సమావేశంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కల పెంచితేనే ప్రకృతికి అందం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** చెట్లు పెంచితేనే ప్రకృతికి అందం వచ్చి కాలుష్య నిర్మూలన జరుగుతుందని మండల విద్యాశాఖ ఎంఈఓ మధుసూదన్ అన్నారు. మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రం జడ్పీ హైస్కూల్ నుండి ప్రభుత్వ కార్యాలయాలు వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల చేత ఈ అంశంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. చెట్లు పెంచడం ప్రధాన అంశమని ఆయన తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ లక్ష్మి, షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, లక్ష్మణ్ కుమార్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు శేషగిరి, ప్రసాదు ,హరికృష్ణ, మల్లికార్జున్, మస్తానయ్య, రాజేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాలకు గాయపడ్డ గేదె

### ప్రాణాపాయ స్థితిలో ఉన్న వైనం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని రిలయన్స్ భూముల్లో మూగ జీవాలు పేలుడు పదార్థాలకు బలవుతున్నాయి. ఇటీవల రెండు లక్షల రూపాయలు విలువచేసే రెండు గేదెలు మృత్యువాత పడినాయి. అడవి పందులు వేటగాళ్లు పేలుడు పదార్థాన్ని థర్మల్ కేంద్రం భూముల పెట్టి వేటాడుతుండగా వాటి తింటున్న గేదెలు చనిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కృష్ణపట్నం గ్రామంలోని ఓ పాడి రైతుకు చెందిన గేదె పేలుడు పదార్థానికి గాయపడింది. మేతకు వెళ్ళిన గేదె ఆ పదార్థాన్ని తినడంతో నోరు పగిలిపోయింది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. గాయపడిన గేదె విలువ సుమారు 70 వేల రూపాయలు చేస్తుంది. అడవి పందులు పట్టుకునే వాళ్ళ స్వార్థానికి మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. దీంతో పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు థర్మల్ కేంద్రాల భూముల్లో నిఘా ఉంచి పశువులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లాను స్వచ్ఛత వైపు నడిపిద్దాం



(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. దేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి పదేళ్ల పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ పేరుతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో వివిధ రకాలుగా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి 15 రోజుల పాటు ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించను న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల విజయ వంతంలో జన్‌భాగీధారీ భూమిక చాలా ముఖ్య మన్న జేసీ, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో పాల్గొనాల న్నారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధు లు, అధికారులు పాల్గొని విజయవంతం చేశారని, ఇదే స్ఫూర్తితో అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని జేసీ పిలుపునిచ్చారు.

### ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తాం : కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధి లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే ఇక నుంచి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ తమవంతు కృషి చేయాలన్నారు. ప్రజలందరికీ కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి నెల్లూరును స్వచ్ఛ నెల్లూరు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమోఘమని, వారందరికీ చెత్త సేకరణకు పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతా ల్లో కూడా మన జిల్లా నుంచి 60 శానిటేషన్ బృందాలు వెళ్లి అక్కడ పారిశుద్ధ్య సేవల్లో పాల్గొ న్నాయని కమిషనర్ గుర్తుచేశారు. వీరందరిని కూడా అక్టోబరు 2 గాంధీ జయంతి సంద ర్భంగా సత్కరించి వీరిని గౌరవించుకోనున్నట్లు ఆయన చెప్పారు.

### మన గ్రామాలను స్వచ్ఛత వైపు నడిపిద్దాం : జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

మహాత్మాగాంధీ ఆశయ సాధనలో భాగంగా మన గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాలుగా తయారుచేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించనున్న పరిశుభ్రతా కార్యక్రమాలు, పచ్చదనం, పర్యావరణం, వ్యాసరచన పోటీలు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ మొదలైన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ ర్యాలీలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్‌డిఏ, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శాఖవరపు వేణుగోపాల్, రసూల్, అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న కాటంరెడ్డి మాల్యాద్రిరెడ్డి

### వరద బాధితులకు 10,116 విరాళం

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు చెక్కు అందజేత



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన కాటంరెడ్డి మాల్యా ద్రిరెడ్డి వరద బాధితులకు 10,116 రూపా యల చెక్కును ఉదయగిరి ఎమ్మె ల్యే కాకర్ల సురేష్‌కు అంద జేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం రాత్రి తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని కలిసి చెక్కును అందజేసి ఉడతా భక్తిగా ఈ సాయాన్ని అందిస్తున్నానని, వరద బాధితులకు అందజేయాలని కోరారు.

## వరద బాధితులకు అండగా జాప్

(మొదటి పేజీ తరువాయి)

పట్ల మాట్లాడారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రవితేజ ఆమోదంతో తమ యూనియన్ నుంచి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విజయవాడ వరద బాధితులకు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. తమతోపాటు మిగిలిన యూనియన్లు కూడా అండగా నిలిచి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వెంటనే ఏపీఈజేయూ యూనియన్ నుంచి 10 వేల రూపాయలను వారు ప్రకటించారు. అనంతరం మిగిలిన యూనియన్లు ఒకటి రెండు రోజుల్లో చర్చించుకుని ప్రకటిస్తామని వెల్లడిం చారు. అత్యంత త్వరలో వచ్చిన మొత్తాన్ని జిల్లాకు చెందిన మంత్రులు, అధికారులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో తమ వంతు బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలకు తమ ముందుకు వస్తామని నరేష్ అన్నారు. ఈ చెక్కును మంత్రుల చేతికి అందజేసిన తర్వాత జర్నలిస్టులకు సంబంధించిన వివిధ సమస్యల గురించి వారితో చర్చిస్తామని, అందుకు అన్ని యూనియన్లు నేతలు ముందుకు రావాలని కోరారు.

## కిసాన్ క్రాఫ్ట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తాను వ్యవసాయ శాఖ మంత్రిగా వున్నప్పుడు ఈ సంస్థ ప్రారంభించడానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందించానన్నారు. 81 కోట్ల రూపాయల పెట్టుబడితో సంస్థను ప్రారంభించారని, ప్రస్తుతం సంస్థ టర్నోవర్ 220 కోట్లన్నారు. రైతులకు అవసరమైన 1 లక్ష 38 వేల 815 రకాల వ్యవసాయ పనిముట్లు ఈ సంస్థలో ఉత్పత్తి అవుతున్నా యన్నారు. ఇండియాలో మొత్తం 14 బ్రాంచిలో ఉన్నాయన్నారు. తాము వ్యవసాయ రంగానికి, రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క ఎకరాలో నైనా భూసార పరీక్షలు జరిగిన దాఖలాలు లేవన్నారు. అనంతరం కిసాన్ క్రాఫ్ట్ చైర్మన్ రవీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. తమ సంస్థకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, సంస్థ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ క్రాఫ్ట్ ఉద్యోగులు, సౌత్ ఆఫ్రికాకు చెందిన ఇంటర్నేషనల్ క్రికెటర్ నికోలస్, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్

(మొదటి పేజీ తరువాయి)

మండలంలో క్యాన్సర్ వ్యాధి తీవ్రతకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం విజయంతం చేసిన స్థానిక పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆషా వర్కర్ల మరియు స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

కొడవలూరు మండల కేంద్రంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి స్విమ్స్ హాస్పిటకు చెందిన క్యాన్సర్ స్పెషలిస్టులతో నిర్వహించే ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌కు 35 ఏళ్ళు పైబడ్డ ప్రతి మహిళ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కొడవలూరు మండలానికి చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆషా వర్కర్ల, స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రాణాంతక క్యాన్సర్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలంటే క్యాన్సర్ స్క్రీనింగ్స్ ఒక్కటే మార్గమని, స్వచ్ఛంద సంస్థలు సైతం ముందుకొచ్చి క్యాన్సర్ రహిత కోవూరు సాధనకై కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు.

# నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం


### బిజేపీ యువ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు జలదంకి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నందు బీజేపీ యువ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 26 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పలు సేవా కార్యక్రమాలతో జరుగుతున్నాయని, ప్రజలకు పూర్తిగా ఉపయోగ పడేలా పదిహేను రోజులు పాటు సేవా పక్షోత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. ఇందులో భాగంగా జలదంకి గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసామని చెప్పారు. ఇటువంటి గ్రామంలో రక్తదానం చేస్తున్న యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మోడీ జన్మదిన సందర్భంగా 'సుభద్ర యోజన' అనే కొత్త పథకాన్ని మోదీ ప్రవేశపెట్టనున్నారని దీని ద్వారా ప్రతి ఏటా కోటి మందికిపైగా పేద మహిళలకు రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని, ఏడాదిలో రెండు వాయిదాల్లో ఈ సొమ్మును మహిళల అకౌంట్స్‌లో జమ చేస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేకంగా మోడీ జ్ఞాపికను కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా సెల్ కన్వీనర్ చల్లా హనుమా రెడ్డి, బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు తిరుపతిరెడ్డి,



బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు ముడి కిషోర్ రెడ్డి, వంటేరు రాకేష్ ఉపాధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మాతిన వెంకటరావు, యువ మోర్చా మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు, కమతం బాలకోటయ్య యాదవ్, కుట్టుబోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్, శనివరపు ప్రవీణ్ కుమార్, భీమవరపు మహేష్, పెద్దిరెడ్డి సాయి కృష్ణ, కూటమి నాయకులు టీడీపీ మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, కురపాటి మాలకొండ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు తిరుమలరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఎం.సుందరయ్య, సుబ్బారెడ్డి, నక్క మాధవరావు, ఉప్పటూరి సుధీర్ కుమార్, జనసేన మండల ఆధ్యక్షుడు తోట మురళి, నిమ్మలపల్లి రామ్ చైతన్య, మాధవరావు, రఘు, సురేష్,మనోజ్ నాని, జలదంకి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు గోసుప్రసాద్ యాదవ్, కావలి రెడ్ క్రాస్ సిబ్బంది పద్మావతి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త విఆర్వోలు వస్తారు.. పోలీస్ బందోబస్తుతో వస్తాను..



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 22వ తేదీ నుంచి అధికారులు బదిలీలు జరుగుతాయి. గ్రామాలకు కొత్త విఆర్వోలు వస్తారు.. అప్పుడు పోలీసు బందోబస్తు మధ్య నేను అక్కడికి వచ్చి డీబోర్లు తొలగిస్తానని మండల తాసిల్దార్ బాల కృష్ణారెడ్డి వ్యవసాయ రైతులకు భరోసా కల్పించారు. మంగళవారం సాయంత్రం పిడతా పోలూ రు గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెపాడు దీన్నే, దుత్తపాడు గ్రామాల చెందిన రైతులు తహసిల్దార్‌ను కలిసి డి బోర్లు తొలగింపుపై మాట్లాడారు. రైతుల తరపున

### డీబోర్లు తొలగింపుపై తహసిల్దారు హామీ

అధికార పార్టీ నాయకులు, సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు నేతృత్వం వహించారు. వ్యవసాయ రైతులు తరపున డీబోర్లు అంశంపై తహసిల్దార్‌తో దండు మాట్లాడారు. ఈ బోర్ల వల్ల ఉప్పు నీటి జలాలు వ్యవసాయ భూములకు చేరి కలుషితం చేస్తున్నాయని వెంటనే తొలగించాలని రైతులు వైపు నుండి చెప్పడం జరిగింది. ఇదివరకే ప్రభుత్వానికి అర్జీలు ఇచ్చామని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో తహసిల్దారు సమాధానం చెప్పారు. ఇప్పుడున్న వీఆర్వోలు సరిగా పనిచేయడం లేదని కొత్త వాళ్ళు అప్పుడు బోర్లు తీసేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా మాట నెరవేరుస్తామన్నారు. తాసిల్దార్ చెప్పిన మాటకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు దండు శివకృష్ణ, నాగిరెడ్డి కొండారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పెంచలయ్య, కరిముల్లా, రామ సుబ్బారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి అమానుషం శేషం సుదర్శన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సంగం మండల పరిధిలోని సంగం గ్రామంలోని గణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన డిజె సౌండ్ తగ్గించమన్న విషయంలో ప్రియాంక, కిన్నెర అనే ఇద్దరు మహిళలపై 9మంది యువకులు దాడికి పాల్పడిన విషయంపై జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ స్పందించారు. ఈ విషయంపై తహసిల్దార్ కమలా నాయక్, ఏఎస్ఐ జాకీర్ భాషతో శేషం సుదర్శన్ ఫోన్లో మాట్లాడినారు. మహిళలపై దాడి చేసిన యువకులపై కేసులు నమోదు చేసి విచారణ జరిపిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సమాజంలో మహిళల పట్ల ఇలాంటివి జరగకుండా అందరూ బాధ్యతగా ఉండాలని ప్రభుత్వ అధికారులకు సహకరించాలని శేషం సుదర్శన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గాజుల వీధిలో వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వింజమూరు పట్టణానికి చెందిన సయ్యద్ షరీఫ్ పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం, హుసేన్ పురం గ్రామానికి చెందిన తోట విస్తిరాణి(23) గతేడాది ఆగస్టులో వివాహం చేసుకున్నారు. వారికి రెండు నెలల పాప ఉంది. ఈ క్రమంలో షరీఫ్‌కు మొలలకు వైద్యం చేసే వృత్తి తెలియడంతో వైద్యశాలను పెట్టేందుకు నెలరోజుల క్రితం ఉదయగిరికి వచ్చి గాజుల వీధిలో ఒక అద్దె ఇంట్లో ఉంటున్నారు. మధ్యాహ్నం సమయంలో షరీఫ్‌కు తెలిసిన వ్యక్తులు నగదు ఇచ్చేందుకు ఫోన్ చేశారు. అదే సమయంలో విస్తిరాణి పాపను వరండాలో ఊయల్లో పడుకోబెట్టి స్నానం చేసేందుకు వెళ్లింది షరీఫ్ డబ్బులు తీసుకొనేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చాడు. పాప వరండాలోని ఊయల్లో నిద్ర పోతుండటం, స్నానం చేసేందుకని గదిలోకి వెళ్లిన భార్య తలుపులు వేసుకొని బయటకు రాకపోవడంతో తలుపులు తీసేందుకు



ప్రయత్నించగా వీలు కాలేదు. పక్కంటి వారిని పిలిచి ప్రయత్నం చేసినా కుదరలేదు. ఇంటి వెనుకవైపున ఉండే సన్సైడ్ ఎక్కి కిటికిలో నుంచి చూడగా గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఉంది. దాంతో వెంటనే షరీఫ్ పోలీసులకు సమాచారమందించటంతో ఎస్ఐ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని తలుపులు పలుగులతో తొలగించి చూడగా ఉరేసుకున్న విస్తిరాణి మృతిచెంది ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే ఆమె ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు.

### మోడీ పుట్టినరోజు సందర్భంగా

# నేడు రక్తదాన శిబిరం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన సందర్భంగా సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం (18వ తేదీ) భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం నందు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరుగును. కావున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు వివిధ స్థాయి పదాధికారులు నరేంద్ర మోడీ అభిమానులు భారతీయ జనతా పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేసి నరేంద్ర మోడీపై ఉన్న అభిమానాన్ని చాటుకోవాల్సిందిగా కోరారు.

## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం గృహప్రవేశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు నిర్మించుకున్న ప్రక్రియలో మంగళవారం మండల కేంద్రంలోని రాజమ్మ కాలనీలో గృహప్రవేశం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. సుబ్బమ్మ లబ్ధిదారులు నిర్మించిన గృహానికి ఆమె చేత గృహప్రవేశం చేయించారు. తదుపరి ఇంటి తాళాలు కూడా గృహ నిర్మాణశాఖ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిప్యూటీ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు గృహప్రవేశాన్ని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్లు మృత్యుంజయ, కిరణ్, గ్రామ సచివాలయం అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులని నిర్మూలిద్దాం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకి నులిపురుగుల వాటి నిర్మూలన గురించి శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్, జలదంకి క్యాంపస్‌లో కరస్పాండెంట్ అయ్యలరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హారిక, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఏ క్లాస్ విద్యార్థులకు ఆ క్లాస్ ఇన్‌చార్జ్ తీసుకుని వచ్చి చక్కగా ఆల్బెండజోన్ మాత్రలను వేయించారు. ఈ టాబ్లెట్స్ గురించి కార్యక్రమానికి వచ్చిన జలదంకి పీహెచ్ సెంటర్ ఏఎన్ఎం సునీత, ఆశా వాలంటరీ సుజాత టాబ్లెట్స్, వారికి అవసరమైన నీటి సదుపాయంతో ఎవరికి ఇబ్బందికర పరిస్థితి రాకుండా విద్యార్థులను మోటివేట్ చేశారు. అయ్యలరెడ్డి మాట్లాడుతూ.. ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్స్ మాత్రను గురించి పిల్లలకు వివరించారు. ఇది పిల్లలకు, కిశోర బాలికల కడుపులో నులిపురుగుల నిర్మాణ కొరకు స్కాబీస్ పెడిక్యులోసిస్ ఇనఫ్లే మేటరీ, హెయిర్ ఇన్ఫెక్షన్, పేగు ముట్టడి నిర్ధారణ లేదా చికిత్స కోసం ఉపయోగిస్తారని తెలిపారు. ప్రధానంగా నులిపురుగుల ప్రభావిత అంశాలు తెలిపారు. పిల్లలు, కిషోర్ బాలికలు 125 మంది పాల్గొన్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## నులిపురుగుల మాత్రల పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా దుత్తలూరు, ఉదయగిరి మండలాల్లో విద్యార్థులకు మంగళవారం వైద్యఆరోగ్య సిబ్బంది అల్బెండజోల్-400 ఎంజీ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 6-19 ఏళ్ల వయసు కలిగిన విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-5 ఏళ్లలోపు చిన్నారులకు మధ్యాహ్న భోజనం అనంతరం అల్బెండజోల్-400 ఎంజీ మాత్రలు మింగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వ్వోలు శివకుమారి, ఓంకారయ్య, హెచ్.వెంకటసుబ్బయ్య, బీబీజాన్, ఆరోగ్య పర్యవేక్షకులు ఖాజామొహిద్దీన్, అంకమ్మ, చెన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఎల్ డిపోలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విప్లవ ధృవతార, కమ్యూనిస్టు యోధుడు, మార్క్సిస్టు మేధావి అయినటువంటి సీతారాం ఏచూరి గారి సంస్మరణ సభను దేవరపాలెం ఐఎంఎల్ డిపోలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. సీపీఎం ఆల్ ఇండియా కార్యదర్శిగా నిరంతరం పనిచేయడమే కాకుండా భారత రాజ్యాంగ పీఠిక లోని మూల స్తంభాలకు రక్షకుడుగా వ్యవహరించిన మహా నీయుడని, లౌకిక భారతదేశాన్ని, సామ్యవాద దృష్టితో పాలన జరగాలని జీవించారని, భారత ప్రజాస్వామ్యంలో ఆయన లేని లోటు తీర్చలేనిదని, విలువల కోసం దేశ భవిష్యత్తు కోసం, ఆయన వెల్లడించిన ఆలోచనలను, వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోవడమే నేడు మన ముందున్న కర్తవ్యం అని అదే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్ ముత్యాల నాగయ్య శ్రీపతి వెంకయ్య మల్లే సింహగిరి ఏగోలు భాస్కర్ మావిళ్ళ మనోజ్, శివకుమార్, సాంబయ్య, గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు 'ఆల్బెండజోల్' ఒక్కటే మార్గం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు మంగళ వారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బందితో మహిళా శిశు సంక్షేమ శాఖ బోగోలు పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి పాల్గొన్నారు. శరీరంలోని ప్రేగులలో చేరిన నులిపురుగుల నివారణకు ఒక్క ఆల్బెండ జోల్ మాత్రతో చెక్ పెట్టవచ్చని ఏడాది వయసు కలిగిన పిల్లల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు తప్పకుండా ఈ మాత్రలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ బోగోలు పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ ఆరోగ్య మిషన్ సర్వే ప్రకారం దేశంలో నురిపురుగుల బారిన పడిన ఒకటి నుండి 14 సంవత్సరాల పిల్లలు కోట్ల మంది ఉన్నారన్నారు. పిల్లలు మట్టిలో ఆడు కొని చేతులు కడగకపోవడం మలవిసర్జన ద్వారా ఇది వ్యాప్తి చెందుతాయని వీటి బారినపడిన పిల్ల ల్లో రక్తహీనత నీరసం కడుపునొప్పి వంటి లక్షణా లు ఉంటాయన్నారు. నులిపురుగుల నివారణకు ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని ప్రతిబిడ్డ ఈ మందులను ఉపయో గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సోనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాదయ్య అంగన్వాడి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు





కేక్ కట్ చేసిన జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి, భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలు నెల్లూరులోని స్థానిక కొండయ్య పాలెం గేటు వద్ద నిర్వహించారు. విశ్వకర్మ జయంతి, భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం పురస్కరించుకుని నెల్లూరులోని స్థానిక కొండయ్యపాలెం గేట్ సెంటర్ నందు కార్మికులతో కలిసి కార్మికులు నిత్యం వాడేటటువంటి పనిముట్లతో విశ్వకర్మ పటము ముందు పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క కార్మికుడికి ప్రతిరోజు పనిని కల్పించాలని అదేవిధంగా దేశం రాష్ట్రం జిల్లా సుభిక్షంగా ఉండాలని పూజా కార్యక్రమం చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోగరాల సురేష్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకసిరి ఫణి రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుడుముల గిరి కుమార్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ లింగాల రామకృష్ణ, నీలగిరి సంఘం మండల అధ్యక్షులు మల్లీ రవి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రాపూరు ప్రసాద్, రవికుమార్, మహిమలూరి సతీష్, ఓబీసీ మోర్చా కార్యదర్శిలు గుంజి కృష్ణ, సోమ లక్ష్మయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ముని, సురేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ పిడుగు లోకేష్, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గుంజి రాజేష్, నీలగిరి సంఘం చిలక చక్రి మండల ఉపాధ్యక్షులు రాహుల్ బెల్లంకొండ రామకృష్ణ, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా పీఎం మోదీ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని డీసీపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా మంగళ వారం బీజేపీ మండల జనరల్ సెక్రెటరీ సడ్డా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుగానికి ఒక యుగ పురుషుడు పుడతారంటారు కదా అతనే నరేంద్ర మోదీ అంటూ చెప్పుకొచ్చారు. మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనా తిరిగి గాడిలో పెట్టిన ఘనత మోదీకే దక్కుతుందని అన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని పాఠశాలలో మంగళ వారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు ఆరోగ్య శాఖ వారు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్స్, జూనియర్ కాలేజీలతో పాటు ప్రైవేట్ స్కూల్స్‌లో కూడా మాత్రలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు నులిపురుగుల వలన కలిగే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యల గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఏ మస్తాన్ బీ, ఆరోగ్య సహాయకులు ఎం.రాధా కుమారీ, సాని శివప్రసాద్, మాధ్యమిక ఆరోగ్య సంరక్షకులు సుమాంజలి, ఆశా కార్యకర్తలు సీత, లక్ష్మీ, ఉష తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అన్ని పాఠశాలల్లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు అందజేసి మింగించారు. మండల ఆరోగ్య శాఖ ద్వారా అందచేయబడిన మాత్రలు వాటి యొక్క ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేసి అన్ని పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఏఎస్ పేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏఎస్పేట మండల విద్యాశాఖ అధికారి డి.సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులి పురుగుల నివారణకు మందులు తీసుకోవాలని సూచించారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని తెలియజేసి విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ ఏఎన్ఎం సర్తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రితో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనితతో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళ వారం మర్యాదపూర్వకంగా హోం మంత్రిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టీడీపీ నేతలు కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులకు సంబంధించి ఆయన హోం మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా హోం మంత్రిని కోరారు.

### మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన

## టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అమరావతి రాష్ట్ర సచివాలయంలో జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని నెల్లూరు తెలుగుదేశం పార్టీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలివారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్, కొండ్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్, దేవరపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు సంబందించిన సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని, ఇరిగేషన్ కాలువలు పూడికతీతలు, తూములు, గేట్లకు మరమ్మతులకు సంబంధించి ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ పనులను చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నెల్లూరు రూరల్ ఇరిగేషన్ సమస్యలపై సానుకూలంగా స్పందించారు.

### మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన

## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## మంత్రి బీసీ జనార్ధన్‌ని కలిసిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడలో రాష్ట్ర రోడ్లు, భవ నాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రితో ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని నెల్లూరు, ములుముడి, తాటిపర్తి రోడ్(వైడనింగ్), ఎన్.కె.రోడ్, పెనుబర్తి వయా మాధరాజు గూడూరు రోడ్ (స్పెషల్ రిపేర్స్), జిఎన్‌టీ రోడ్, నెల్లూరు (స్పెషల్ రిపేర్స్) కిలోమీటర్లు 168/0 టు 172/7, నెల్లూరు – కృష్ణపట్నం పోర్టు రోడ్ (రోడ్ సేఫ్టీ ఇంటర్ వెన్షన్స్), జిఎన్‌టీ రోడ్, నెల్లూరు(రోడ్ సేఫ్టీ ఇంటర్ వెన్షన్స్) కిలోమీటర్లు 165/2 టు 172/7, నెల్లూరు– ములుమూడి– తాటిపర్తి రోడ్ టు సజ్జపురం వయా గొల్లకందుకూరు, రోడ్లకు పరిపాలన అనుమతులు ఇచ్చి, నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరగా నిధులను మంజూరు చేస్తామని తెలియజేశారు.

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలిసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## జేసీని కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ను కందుకూరు సబ్ కలెక్టర్ టి.శ్రీపూజ మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి జేసీకి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుణాత్మక విద్యనందించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు బోధనలో మెలకువలను పరస్పరం పంచుకొని విద్యార్థులకు గణాత్మక విద్యను అందించడంతో సృజనాత్మకత విలువలు పెరుగుతాయని జిల్లా డిప్యూటీ ఉర్దూ ఇనస్పెక్టర్ షేక్ ఖాజామొహిద్దీన్, ఎంఈవో–2 శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి ఉర్దూ పాఠశాలల సముదాయ సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజెండా ప్రకారం సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్లో తెలిపిన ప్రతి ఉర్దూ ఉపాధ్యాయుడు సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సముదాయ సెక్రటరీ షఫీఆహ్మాద్, రిసోర్సుపర్సన్లు షేక్‌ఎండీ కరీం, షేక్ షంషాద్బగం, షేక్ ఇనాయత్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం అధికారులు, టీడీపీ నాయకులు, విద్యార్థులు కలిసి స్థానిక రంగనాయకుల ఆలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈశ్వరమ్మ మాట్లాడతూ.. మండలంలోని 17 పంచాయతీల్లో అక్టోబరు 2వ తేదీ వరకు ప్రజల భాగస్వామ్యంతో సచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలో 20 చెత్త నిల్వ కేంద్రాలను గుర్తించామని. ఆ చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. చెత్త నిల్వ ప్రాంతాల్లో తొలగించిన అనంతరం మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు, ఏఈలు రవీంద్రనాద్, శ్రీనివాసరాజు, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, సందానీ, నరసింహా, వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం బాలకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణతోనే మానవ మనుగడ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఓజోన్ పొర పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని ఇన్చార్జి ప్రధానో పాధ్యాయుడు దారపనేని రమేష్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ వేడ కల్లో భాగంగా కృష్ణంపల్లి ఉన్నత పాఠశాలలో అప్కాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాధాన్యత, పరిర క్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గొడుగులు చేతపట్టి ఓజోన్ పొర భూగోళాన్ని ఏలా కాపాడుతుందో ప్రదర్శించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేయడంతోపాటు ఓజోన్ పొర కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జరీనా, సుధాకర్, ముజఫర్‌అలీ, పంచాయతీ కార్యదర్శి శిల్ప వెల్ఫేర్ అసిస్టెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో 'స్వచ్ఛతా హీ సేవా-2024'

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీ.శైలేంద్ర కుమార్, ఎంపీపీ బి.విజయ్ కుమార్, మండల అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'స్వచ్ఛతా హీ సేవా–2024' కార్యక్రమం తేది. 17.9.2024 నుండి తేది. 2.10.2024 వరకు గ్రామాలలో యువత, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో గుర్తించిన స్థలాలలో చెట్లు నాటే కార్యక్రమం చేయడం, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, గ్రామాలలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కొరకు క్యాంపులు, బయట తినే ఆహారం పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు, త్రాగే నీటి ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత, వ్యర్ధాలతో చేసిన ఆర్ట్స్ మొదలగు అంశములపై అవగాహన పెంచుకుని, మన గ్రామాలను పరిశు భ్రమైనవిగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. కావున, ప్రతి ఒక్కరు ఈ




కార్యక్రమాలలో భాగాస్వామ్యులై స్వచ్ఛ గ్రామాలుగా తీర్చుటలో మీ వంతు కృషి చేయాలని కోరుకొంటూ.. మన జాతి పిత మహాత్మాగాంధి ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పరమశ్రేష్టం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పరమశ్రేష్టమని, అందరూ తగిన అవగాహనతో పోషకవిలువల ఆహారం తీసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, అర్బన్‌పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మాలు పేర్కొన్నారు. మంగళవారం సిడిపివో సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌టికాలనీ అంగన్‌వాడీ 1కేంద్రంలో కార్యకర్త కె.రమణమ్మ పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన సదస్సులో వారు ప్రసంగించారు. పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు అత్యంతావశ్యకమని, అందుకే ప్రభుత్వం పౌష్టికాహారం, పాలు, కోడిగ్రుడ్లు, బాలామృతం తదితరాలను అందిస్తుందని తెలిపారు. దాంతోపాటు తమకు అందుబాటులో లభించే వివిధ పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని, రక్తహీనత సమస్య తలెత్తబోదని వారు పేర్కొన్నారు. ఈఅంశాలపట్ల అందరికీ అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా ప్రతిఏటా సెప్టెంబరులో గ్రామగ్రామాన, వాడవాడలా ముమ్మరంగా అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అవగాహన పెంపొందించుకోవాలని, పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని వారు కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాలను లబ్దిదారులే తప్పకుండా వినియోగించుకోవాలని వారు కోరారు. ఈసదస్సులో సూపర్‌వైజర్ రత్నమ్మ పౌష్టికాహార ఆవశ్యకత, అందుబాటులో లభించే పోషకవిలువల ఆహారం తదితరాలను వివరించారు. అనంతరం చిన్నారులకు నులిపురుగుల నివారణా మాత్రలు అల్‌బెండాజోల్ మాత్రలను సిడిపివో సునీలత మ్రింగించారు. ఈకార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ సిద్ధం సుధాకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.రమణమ్మ, అరుణ, కె.చెంచులక్ష్మి, చెంచమ్మ, జి.చెంచులక్ష్మి, హమీదున్నీసా, పలువురు గర్భిణీలు, బాలింతలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా పక్షోత్సవ వేడుకలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** హిందీ భాషా పక్షోత్సవ వేడుకలు నెల్లూరు సంతపేటలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల (గుంట బడి)లో ఘనంగా జరిగాయి. హిందీ భాషా దినోత్సవం (సెప్టెంబర్ 14) సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభమైన పక్షోత్సవాలను భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయం నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హిందీ భాషకు సంబంధించి పలు పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. భారతప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ.. హిందీ భాష భారతీయులందరినీ సంఘటితంగా నిలిపి ఉంచుతుందని పేర్కొన్నారు. హిందీ నేర్చుకోవటం ద్వారా దేశంలో ఎక్కడైనా మన భవిష్యత్‌ను సులభంగా అభివృద్ధి పథంలో సాగించవచ్చని పేర్కొన్నారు. నెల్లూరు ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్ హెడ్ ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిగా ఆయన భారత దేశంలో సంస్కృతుల్లో ఏకత్వాన్ని సాధించడానికి హిందీ భాష ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయి ఉద్యోగాల్లోనూ నిలదొక్కుకునేందుకు హిందీ భాష ఉపకరిస్తుందని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ.. మాతృభాష తెలుగుతోపాటు జాతీయ భాష అయిన హిందీని ప్రతి ఒక్కరూ కచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. తెలుగు సాహిత్యంలో మనవైన సంస్కృతి సంప్రదాయాలు ఎలా దాగి ఉన్నాయో, అదేవిధంగా హిందీ ద్వారా దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సంస్కృతులను అర్థం చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, హిందీ ఉపాధ్యాయులు పవన్ కుమార్, భారతి సహా పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి.జంగాలపల్లిలో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం పాతజంగాలపల్లిలో కత్తిపుల్లయ్య (65) తన రెవిన్యూసమస్య ఏళ్ళతరబడి పరిష్కారం కాలేదంటూ తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం తెల్లవారుఝామున తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పుల్లయ్య మీతి విషయమై గ్రామంలో సేకరించిన వివరాల మేరకు పుల్లయ్యకు అదే గ్రామానికి చెందిన బత్తల వెలుగొండయ్యకు భూవివాదం ఏళ్ళతరబడి ఉంది. తనకు ప్రభుత్వం ఇచ్చిన పొలాన్ని ఆక్రమించుకున్నాడంటూ పుల్లయ్య నాలుగేళ్ళుగా అధికారులచుట్టూరా తిరుగుతున్నాడు. తన ప్రత్యర్థికి వైసిపి నాయకుల అండ ఉండడంతో గత ప్రభుత్వ హయాంలో పుల్లయ్య సమస్య పరిష్కారం కాలేదని, పుల్లయ్య తొలుత సిపిఎం కార్యకర్తగా ఉంటూ కొంతకాలంగా తెలుగుదేశం కార్యకర్తగా ఉన్నాడని చెబుతున్నారు. అయితే ఈ ప్రభుత్వం వచ్చాక టిడిపి నాయకులచుట్టూ తిరిగినా తన సమస్య పరిష్కారం కాలేదని, ఇటీవల గ్రామసభలో కూడా ఆయన సమస్యను అధికారులకు వివరించాడని, ఇటీవల తన ప్రత్యర్థి తమ ఇంటిపైకి వచ్చి దాడికి యత్నించాడని, బెదిరించాడని కూడా చెబుతున్నారు. తనకు ఆ ప్రభుత్వంలో న్యాయకం జరగకపోగా ఈ ప్రభుత్వంలో కూడా న్యాయం జరగలేదంటూ పుల్లయ్య వాపోతుండేవాడని, తనకు ప్రాణ హాని ఉందని కూడా కొందరివద్ద ఆందోళన వ్యక్తం చేశాడని, ఏదేమైనా తన సమస్య పరిష్కారమయ్యేలా లేదంటూ ఆయన తీవ్ర మనస్థాపానికి గురై తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేఊసుకొని మృతిచెందాడని చెబుతున్నారు. ఈసంఘటనా సమాచారం తెలియగానే



పోలీసులు పుల్లయ్య మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకై స్తానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



## ఘనంగా విశ్వకర్మజయంతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని రవాణా కార్యాలయంలో మంగళవారం విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూమతంలో ఆయుధాన రూపకర్తగా విశ్వకర్మను పూజిస్తారని, ప్రపంచంలోనే మొదటి ఇంజనీర్ ఆర్కిటెక్ట్‌గా పరిగణిస్తారని, పురాణాల ప్రకారం దేవతలకు ఆయుధాలు, భవనాల నిర్మాణం విశ్వకర్మచే చేయబడిందని చెబుతుంటారని ఎంవిఐ రాములు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో స్వచ్ఛత హీ సేవ ర్యాలీ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ఏఎస్ పేట మండలం కేంద్రంలో ఎంపీడీవో సి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వచ్ఛతహే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. అలాగే బస్టాండ్ ప్రాంతంలో మానవహారంగా ఏర్పడి సేవ స్వచ్ఛత సేవ ప్రతిజ్ఞ ర్యాలీలో పాల్గొన్న అందరూ ప్రతిజ్ఞ చేశారు ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు, వెలుగు ఎపిఎం సతీష్, ఏఎస్ఓ రాజేంద్ర, విశ్వనాధికారి రవిశంకర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో స్వచ్ఛతయేసేవ కార్యక్రమానికి శ్రీకారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలో మంగళవారం స్వచ్ఛతయేసేవ (స్వచ్ఛతహిసేవ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అన్ని గ్రామాల్లో ఆయా పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులంతా పాల్గొని ర్యాలీలు నిర్వహించారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మహిమలూరులో జెడ్పిహైస్కూల్ నుండి దేవాలయం వరకు పెత్తఎత్తున ర్యాలీ నిర్వహించారు. పరిసరాలపరిశుభ్రత మనందరి బాధ్యత, పచ్చదనం ప్రగతికి సోఫానం అంటూ నినాదాలు చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అందరూ సమిష్టిగా భావించాలని వారు కోరారు. చెత్తకుప్పలు, పేడదిబ్బలు, మురుగు కాలువలు జనావాసాల మధ్య లేకుండా చూసుకోవాలని కూడా కోరారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ తదితరులు ప్రసంగించారు. ఉపమండలాధ్యక్షుడు పెంచలరావు, సర్పంచ్ చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు అంకయ్య, పంచాయతీ కార్యదర్శి సి.భాస్కర్, హెల్త్‌సూపర్‌వైజర్ సైదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హే సేవ ర్యాలీ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలో స్వచ్ఛత హే సేవ పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీవిద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులతో సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో బోగోలు పంచాయతీ నందు భారీ ర్యాలీ నిర్వహించి పరిసరాలు పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. ఇన్‌చార్జ్ విస్తరణ అధికారి జహీర్ బాషా మాట్లాడుతూ.. ప్రజల కూడా ఈ యొక్క పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఇన్‌చార్జ్ విస్తరణ అధికారి జహీర్ బాషా, సచివాలయ సిబ్బంది బోగోలు పంచాయతీ సర్పంచి అనిత, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాత్రలు పంపిణీ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ గోపినాథ్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర సూపవైజర్ జగన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుగుదల లోపానికి, రక్తహీనతకు లోనవ్వకుండా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర హెచ్‌ఈఓ కొండారెడ్డి, ఏఎన్‌ఎం రవణమ్మ, ఆశ సుబ్బమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలని ఆందోళన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గ్రామానికి చెందిన పలువురు ఉపాధి కూలీలు పనులు కల్పించాలని స్థానిక ఉపాధి కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి పనే జీవనాధారమైన తమకు వారం రోజులుగా పని కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. పని విషయమై సంబంధిత ఉపాధి సిబ్బందిని అడగ్గా పక్కాగృహాల నిర్మాణాలకు సంబంధించి మస్టర్లు వేశామని చెబుతున్నారన్నారు. తమకు పక్కాగృహాలే మంజూరు కాలేదన్నారు కూలీలు వాపోయారు. అధికారులు పరిశీలించి పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో ఈశ్వరమ్మను కలిసి సమ స్యను వివరించారు. ఆమె పని కల్పిస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగారు.

# కావ్.. కావ్.. కావ్ అంటూ కేకలతో గడిపేస్తున్న కాకాణి

- కరోనా ప్యాలెస్‌లో కౌంటింగ్ మిషన్లకు పనిలేకపోవడంతో గోవర్ధన్ రెడ్డికి మానసిక వ్యాధి
- కాంతారా విలన్‌లా తయారైన కాకాణి గురించి మాట్లాడాలంటేనే దరిద్రంగా ఉంది
- ముత్తుకూరులో మీడియాతో టీడీపీ సీనియర్ నాయకులు నీలం మల్లికార్జున యాదవ్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యవహారాన్ని చూసి జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా నవ్వుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు నీలం మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరదలు పోటెత్తి ప్రజలు కష్టాలు పడుతుంటే కాకాణి మాత్రం నీచమైన రాజకీయాలతో నిరంతరం వాట్సాప్‌లోనే గడుపుతున్నాడని, మా నాయకుడు సోమిరెడ్డి సన్నంగా ఉంటారు.. గాలికి కొట్టుకుపోతారని నిన్నేదో మాట్లాడా డు. అవునయ్యా.. మా నాయకుడు సన్నాగానే ఉంటారు.. ఆయనకు తినడం చేతకాదు.. నువ్వు అయితే అడ్డదిడ్డంగా తిని గుమ్మడికాయలా తయారయ్యావు.. నువ్వెందుకు మూడు సార్లు ఆపరేషన్లు చేయించుకుని వంటికి పట్టిన కొవ్వు తీయించుకున్నావు.. నీకు కూడా సన్నగా, గ్లామర్‌గా కనిపించాలని కోరిక మనస్సులో ఉన్నట్టుందిలే అని ఎద్దేవా చేశారు. మా నాయకుడు చంద్రమోహన్ రెడ్డి సన్నగా, హుషారుగా ఉండటం చూసి నీకు కడుపు మండిపోతున్నట్టోందని, ఇంకా నువ్వు ఎమ్మెల్యేనని భ్రమల్లో ఉన్నావా.. ఏంది.. నువ్వు ఓడిపోయి మూడు నెలలయిందని తెలుసుకో.. ఇంట్లోనే కూర్చుని తినింది అరిగేలా చూసుకో.. వాటర్ బాటిల్.. వాటర్ ట్యాప్ అంటూ మా నాయకుడి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నావ్.. నీకు నిద్రలేచినప్పటి నుంచి క్వార్టర్ బాటిల్.. వాటర్ బాటిల్ తోనే పనికదా అన్నారు. పోర్టు నుంచి మంచి మందు పంపలేదని పోర్టులో పనిచేసే యువకుడిపై దొంగ కేసు పెట్టించి, సస్పెండ్ చేయించిన చరిత్ర నీది. ఆ తర్వాత నీ మనిషిని అక్కడ పెట్టుకుని కోరిన ఫారిన్ లిక్కర్ తెచ్చుకుంటున్నావు, కంటైనర్ టెర్మినల్ ను నాశనం చేసి ముత్తుకూరు ప్రాంతంలో 10వేల మంది పొట్టకొట్టావన్నారు. నీకు కమీషన్లు చెల్లించలేదని ఐదేళ్లుగా మూలనపెట్టిన నేలటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీని మొన్న పోయి చూస్తే కడుపు మండిపోతోంది. మీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు మంచి చేయడం గాలికొదిలేసి చంద్రమోహన్ రెడ్డి గడ్డం పెంచుకున్నారు.. నిద్రలేస్తే.. కావ్ కావ్ కావ్ అంటూ చంద్రమోహన్ రెడ్డిని, చంద్రబాబు నాయుడిని తిడుతూ గడిపేస్తున్నావని, కాంతారాలో విలన్‌లా తయారైనావనే చేష్టాల గురించి మాట్లాడలంటేనే దరిద్రంగా ఉందన్నారు. ఇంట్లో కౌంటింగ్ మిషన్లకు పనిలేక ఖాళీగా ఉండటం.. కాకాణి గోవర్ధన్ రెడ్డికి పెద్ద మానసిక వ్యథగా మారిపోయింది. మా అందరికి ఒక కోరిక ఉంది.. బస్సు వేసుకుని వస్తాం.. నీ కరోనా ప్యాలెస్ అంతా చూపించి మా కోరిక తీర్చవయ్యా అంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌పై మండిపడ్డారు.

# అన్నదమ్ముల ఘర్షణలో అన్నమృతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అన్నదమ్ముల మధ్య నగదు లావాదేవిల్లో తేడాల వల్ల జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన అన్న ఓరగంటి శ్రీనివాసులు సామాజికఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బత్తిన వారిపల్లెకు చెందిన ఓరుగంటి శ్రీనివాసులు బాబురావులు అన్నదమ్ములు. వీరి తండ్రి పేరు కొండయ్య ఏడు నెలలుక్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అనంతరం జరిగిన అంత్యక్రియలు, ఉత్తరక్రియలకు అయిన ఖర్చులో అన్న శ్రీనివాసలు రూ.32వేల తన వాటా ఇవ్వవలసి ఉంది. ఈ విషయమై ఇరు కుటుంబాల వారు ఇటీవల గొడవ పడటం జరిగింది. తాజాగా తమ పొలంలో అన్న వేప చెట్టు అమ్మగా తమ్ముడు ఈ విషయమై మళ్ళీ గొడవ పడ్డారు. ఈనేపద్యంలో సోమవారం రాత్రి తాగిన మైకంలో తమ్ముడు బాబు రావు తన అన్నను తీవ్రంగా కొట్టి బత్తిన వారిపల్లి గ్రామ వీదుల్లో ఈడ్చి వదిలేసాడు.. రాత్రంతా వీదుల్లోనే పడివున్నాడు. తెల్లవారి స్థానికులు ఆర్ఎంపీ దగ్గర చూపించి అనంతరం వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయంమృతి చెందాడు. పోస్ట్ మార్టంకు శవాన్ని ఆత్మకూరుకు తరలించారు. మృతుని భార్య వెంకట రమణమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటుదాం..

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వీఎస్‌యు, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఆయన సేవ ప్రారంభోత్సవ కార్యక్రమం, అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే కార్యక్రమం వీఎస్‌యు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకళపతి మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ తన పదవ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం, స్వచ్ఛతా హి సేవా ప్రచారం 7వ సంవత్సరానికి చేరుకోవడం ఈ కార్యక్రమాల విశిష్టత తెలియచేస్తున్నాయన్నారు. స్వచ్ఛతా హీ సేవా 2024 ప్రచారం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రారంభమవుతుందని, ఇది స్వచ్ఛ భారత్ దివస్‌తో ముగుస్తుందన్నారు. పౌరులు, అధ్యా పక, విద్యార్థులందరూ చురుకుగా పాల్గొనే అవకా శాన్ని అందిస్తుందన్నారు. పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఒక జీవన విధానంగా మార్చుకోవడం కోసం మన ప్రతిజ్ఞను సమిష్టిగా పునరుద్ధరిద్దామని పిలుపునిచ్చారు. అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారి ఆదేశాల మేరకు ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య హెచ్ విజయ, ఆచార్య టీ.వీరారెడ్డి, కోట సునీల్ కుమార్, జెనెక్స్ కాలేజీ కరస్పాండెంట్, వెంగల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు, డా. కే.ప్రభాకర్, డా. బివి సుబ్బారెడ్డి, డా. ఎస్‌బి సాయినాథ్, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐ డా ఎ.శ్రీనివాసులు, అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# విద్యార్థుల దాతృత్వానికి ఎంఈఓ అభినందనలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరంలోని శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం స్పందించిన తీరుపై ఎంఈఓ-1 జానకిరామ్ అభినందించారు. యాజమాన్యం, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు 2,02,020 రూపాయల విరాళాన్ని అందించిన విషయం విధితమే. నేపథ్యంలో చురుకుగా పాల్గొని స్పందించిన విద్యార్థులకు ఎంఈఓ అభినందించి జ్ఞాపికలను బహుకరించారు. విపత్తులు సంభవించి తీవ్రం నష్టం వాటిల్లనా వరదలకు చిన్నారి విద్యార్థులు స్పందించి మానవత్వం చాచడం గొప్ప విషయం అని కెనరా బ్యాంక్ మేనేజర్ బితేష్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రభాకర్, బట్రెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి లీకేజి నియంత్రణకు చర్యలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు నీటి లీకేజీని అరికట్టేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. డైవర్షన్ కెనాల్‌లోని నీటి లీకేజీని అరికట్టి, తద్వారా వాల్ నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు సంసిద్ధులయ్యారు. భాగంగా నాగార్జునసాగర్ నుంచి లీకేజీని అరికట్టేందుకు అండర్ వాటర్ డైవర్స్ రోప్‌ల సహాయంతో నీటిలోకి దిగి గేట్ల మధ్య ఉన్న పరిస్థితిని పరిశీలించారు.మొత్తం ఆరు మంది బృందం కొన్ని గంటల పాటు శ్రమించి తొలిరోజు పరిస్థితిని సమీక్షించారు. నేటి నుంచి పూర్తిస్థాయి పనులు జరుగునున్నాయి.

# నెల్లూరు జిల్లా పోలీస్ శాఖలో విషాదం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఒంగోలు పీటీసీ ఏఓగా ప్రస్తుతం పని చేస్తున్నా లక్ష్మీ గీత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నెల్లూరు రూరల్‌లోని ఇరుకళల పరమేశ్వరి గుడి వర్ధ రోడ్డు ప్రమాదం ఈ ప్రమాదంలో దుర్మరణం చెందిన లక్ష్మీ గీత గతంలో జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో సెక్షన్ సూపరింటిండెంట్‌గా పనిచేసిన మృతురాలు వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని నెల్లూరు జిల్లా పోలీస్ అధికారుల సంఘం నాయకులు తెలియజేశారు.

# స్కూల్ గేమ్స్ జట్ల కోసం క్రీడాకారుల ఎంపిక

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం స్కూల్ గేమ్ ఫెడరేషన్, స్కూల్ గేమ్స్ జట్ల ఎంపికలు ఈనెల 18, 19వ తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు ఈ ఎంపికలను ఏఎస్ పేట కావలియడవల్లి పాఠశాలల్లో జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారుఈ స్కూల్ గేమ్స్ మండల ఎంపికలలో పాల్గొను బాలబాలికలు 14 సంవత్సరాల లోపు క్రీడాకారులు 1-1-2011వ, సంవత్సరాలలో జన్మించి ఉండవలెనని, 17 సంవత్సరాల లోపు బాల బాలికలు 1-1-2008లో జన్మించి ఉండవలెనని తెలిపారు. ఈనెల 18వ తేదీన కావలి ఎడవల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అథ్లెటిక్స్ యోగ చెస్ క్రీడాంశాలలో స్కూల్ గేమ్స్ ఎంపికలు ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 19వ తేదీన మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జడ్పీ హైస్కూల్లో కబడ్డీ కోకో వాలీబాల్ షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాంశములలో ఎంపికలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ మేరకు ఏఎస్పేట మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పీఈటీ మల్లె వాసు 9491539548 సంప్రదించాలని తెలిపారు.

# జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తా

- జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు
- అట్టహాసంగా సాగిన ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభ






**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తానని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి (డీడీ) సదారావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని టౌన్ హాల్ (శ్రీ రేబాల లక్ష్మీ సరసారెడ్డి ఏసీ (జూనియర్) స్మారక భవనం) లో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి డీడీ సదారావు ముఖ్య అథిదిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు, గౌరవాధ్యక్షులు వేల్పుల శేషా చలపతి, గౌరవ సలహా దారులు గుండాల ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డీడీ సదారావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేశామని వెల్లడించారు. యూనియన్లు అన్నీ ఏకతాటిపైకి రావడం శుభ పరిణామమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాలు వంటి పలు అంశాలపై రాష్ట్ర అధికారులను కలిసి విజ్ఞాపనలు ఇవ్వాలని సూచించారు.

### పోరాటాలకు సంసిద్ధం : మేకపాటి మాల్యాద్రి

ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ.. తమ యూనియన్ స్థానిక పత్రికల సంపాదకులు, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వేల్పుల శేషా చలపతి మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. యూనియన్ గౌరవ సలహాదారులు గుండాల ప్రతాప్ రెడ్డి, శివ కుమార్ మాట్లాడారు. ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభకు విచ్చేసిన పలు యూనియన్ల నాయకులు ప్రసంగించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పీ.బాలకృష్ణ, జాప్ జిల్లా అధ్యక్షులు డీ.నరేష్ కుమార్, ఏపీజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.శేఖర్ బాబు, ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు, ఎపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీహరి, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎన్.మునీంద్ర, ఏపీఈఆర్‌యూ జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ బాబు మాట్లాడుతూ యూనియన్లు అందరూ ఏకతాటిపైకి వచ్చి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఏపీఈజేయూ నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా గట్టుపల్లి శివకుమార్, ప్రధానకార్యదర్శిగా వెలశిరి కుమార్, కోశాధికారిగా మాటేటి రత్నప్రసాద్, గౌరవ అధ్యక్షులు వేల్పుల శేషాచలపతి, గౌరవ సలహాదారులుగా గుండాల ప్రతాప రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.వరప్రసాద్, సి.సరళ, ఎన్.సరస్వతి, కె.ఉదయ్ కుమార్‌రెడ్డి, షేక్.రిజ్వాన్, ఎ.వెంకటేశ్వర్లు, సహాయకార్యదర్శిలుగా డి.ఉదయ్ కుమార్, జి.సునీల్ కుమార్, కె.వెంకటరమణ, వి.మధుసూదన్ రావు, కె.గోపి, కార్యవర్గ సభ్యులుగా టి.రమేష్, జె.సుజిని, షేక్.రఫీ, పి.చక్రధర్, షేక్.జకావుల్లా వీరందరిని రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మేకపాటి మాల్యాద్రి వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


సూర్య
www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## నవోదయ ప్రవేశ పరీక్షకు గడువు పెంపు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశం కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేస్తే గడువును సెప్టెంబర్ 23వ తేదీ వరకు పొడిగిస్తూ నవోదయ విద్యాలయ సమితి ఆదేశాలు జారీ చేసిందని మంగళవారం విద్యాలయ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. వాస్తవంగా ఈనెల 16వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనున్నదని ఎక్కువ మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సమితి ఈ నిర్ణయం తీసుకున్నదని వారు తెలిపారు. జిల్లాలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఇతర వివరాలు, సూచనలు, సహకారానికై 08985007588, 6300429938 నెంబర్లను సంప్రదించగలరని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# ఆడంబరంగా ఆరంభం తూతూమంత్రంగా నిర్మాణం

- బైపాస్‌రోడ్డు పనులు సగానికేపరిమితం
- మళ్ళీ గుంటలు యధాతథం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో నుండి నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి వరకు ఉన్న బైపాస్‌రోడ్డు అడుగడునా గుంటలమయమై వాహనకారులకు, పాదచారులకు అవస్థలుగా ఉండగా అనాదిగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, గుంటలు మరింతగా ఇబ్బంది పెడుతున్నాయని అందరూ వాపోతుండగా ఏడెనిమిది నెలల క్రితం పనులు ఆడంబరంగా ప్రారంభించి అర్ధాంతరానికే పరిమితం చేశారు. ఏదో తూతూ మంత్రంగా కొంత మేరకే తారురోడ్డు నిర్మించి మిగతా ప్యాచింగ్‌లతో సరిపెట్టారు. మళ్ళీ స్వల్పకాలంలోనే గుంటలు పడుతూ అవస్థలు ఆరంభమవుతున్నాయని అందరూ విమర్శిస్తున్నారు. ఈమార్గం లో బస్సులు నడవకున్నా ఇతర వాహనాలన్నీ ఇదేమార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అదీగాక వాకింగ్ కోసం నిత్యం అధికంగా జనాలు ఈమార్గంలో నడుస్తుంటారు. రోడ్డుకు అడగుడునా పెద్ద గుంటలు పడి రోడ్డు దెబ్బతిని ఉండడంతో అటు వాహనకారులకు, ఇటు పాదచారులకు అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతుండేవారు. గతంలో ఈరోడ్డు దుస్థితి పరిశీలించి చర్యలు తీసుకోవాలంటూ సిపిఎం పాదయాత్ర చేయగా జనసేన రోడ్డుపై బైఠాయించి ధర్నా కూడా చేశారు. ప్రాధాన్యత కలిగిన ఈరహదారికి కనీస మరమ్మత్తులు చేపట్టాలన్న ఆలోచన అటు





అధికారుల్లో కానీ, ఇటు పాలకుల్లో కానీ కలుగకపోవడం లేదని, తరచూ ఇదే మార్గంలో ప్రయాణించే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ప్రయాణీకులు, వాహనకారులు వ్యాఖ్యానిస్తుండేవారు. కాగా అప్పటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో 76.5లక్షల రూపాయలు మంజూరు చేయించారని అధికారులు తెలిపారు. 2021మార్చినెల 3వతేదీన డియి సాంబశివరావు, ఏయి ఉమామహేశ్వరరావులు ఈరోడ్డు పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఒక జెసిబి పెట్టి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. తదుపరి రోడ్డుకు కొంత మట్టి, డస్ట్ తోలారు. గుంటలను తాత్కాలికంగా పూడ్చారు. మిగతా పనులు చేయకుండా నిలిపివేశారు. కాగా ఏడాదిక్రితం క్రితం ఈరోడ్డును నెల్లూరు-ముంబాయిరోడ్డు నుండి ఆరంభంలో తారురోడ్డు కొంతవరకే వేసి మిగతా రోడ్డుకు గుంతలు పడినచోట్ల అరాకొరాగా ప్యాచ్‌లు వేశారు. మళ్ళీ స్వల్పకాలంలోనే ఈరోడ్డు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల పెద్ద గుంటలు పడ్డాయి. ఒకచోట రోడ్డు ఛిద్రమవుతుంది, పూర్తిగా తారురోడ్డు అని, 76.5లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని చెబుతుండిన అధికారులు కొంతమేరకే వేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. అయితే ఈరోడ్డు పరిస్థితి గమనించిన స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి రోడ్డు విస్తరణ, ఇరువైపులా వాకింగ్‌ట్రాక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటమని ఇటీవల హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇస్తే తప్పకుండా పనిజరుగుతుందని ఆత్మకూరు ప్రజల అపారవిశ్వాసం. మరి అధికారులు ఎలా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## బీసీ కాలనీ వాసులను ఆదుకోండి

- జిల్లా కలెక్టర్‌కు కాకాణి లేఖ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, మనుబోలు గ్రామంలోని బీసీ కాలనీలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా, బాణసంచా కాల్పుల్లో జరిగిన సంఘటనలో ప్రమాదం సంభవించి, చుట్టుపక్కల ఇళ్లు దెబ్బ తినడం, కాలనీవాసులు గాయపడటం, పిల్లవాడు మహేష్ మరణించడంతో బీసీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మనుబోలు మండలం, బీసీ కాలనీలో జరిగిన సంఘటనను పరిశీలించిన అనంతరం స్పందించి, పేదలు నివసించే బీసీ కాలనీలో దెబ్బతిన్న ఇళ్ల మరమ్మత్తులకు, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించడంతోపాటు, ప్రాణాలు కోల్పోయిన బాలుడి కుటుంబానికి నష్టపరిహారం అందించేందుకు తక్షణమే తగు చర్యలు తీసుకోవల్సిందిగా జిల్లా కలెక్టర్‌కి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## న్యాయం చేయాలని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కుర్రపల్లికి పలువురు లబ్దిదారులు మంగళవారం తహసీల్దారు ఎం.సుభద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 94/2లో 13.64 ఎకరాల మాదిగ మాన్యం కొన్నేళ్ల క్రితం మంజూరు చేసింది. అప్పట్లో గుడిపాటి యర్ర వెంకటయ్య పేరు పట్టా మంజూరు చేశారన్నారు. అయితే అప్పటి నుంచి లబ్దిదారులంతా కలిసి ఆ భూమిని సాగు చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్నామన్నారు. ఆయన చనిపోవడంతో కుటుంబీకులు భూమి తమదంటూ దౌర్జన్యం చేసు న్నారన్నారు. విచారణ చేసి ఆ భూమిలో హక్కుదారులైన తమ పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి న్యాయం జరిగేలా చేయాలని కోరారు. స్పందించిన తహసీల్దారు విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తాఅని హామీ ఇచ్చారు.